జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 13 సెప్టెంబర్ 2025 పేజీలు : 14

2 లో..



కార్పొరేట్ శక్తుల మూలంగా చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయి



2 లో..

## జిల్లాలో యూరియా అక్రమ నిల్వ చేసిన,అధిక ధరకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవు

# స్థల పరిశీలన

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలని పరిశీలించిన ఎమ్మెల్యే బాలునాయక్

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలోని కొలముంతల్ పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనుల కోసం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి గారితో కలిసి స్థల పరిశీలన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. బాలునాయక్ మాట్లాడుతు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ 25 ఎకరాల విస్తీర్ణంలో, 200 కోట్ల పెట్టుబడితో ఒక్కో పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణ పనులు చేబడుతున్నాం అని అన్నారు. ఈ పాఠశాల భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందించే జ్ఞాన నిలయాలుగా నిలుస్తాయి అని బాలునాయక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి, జెయింట్ కలెక్టర్ శ్రీనివాస్ , దేవరకొండ ఆర్డీవో రమణా రెడ్డి , మల్లేపల్లి ఎంఆర్ఓ నరేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



2 లో..



## నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం

8 గేట్ల ద్వారా నీటి విడుదల
ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 117,240,క్యూసెక్కులు
ప్రాజెక్టు నీటిమట్టం 589.90 అడుగులకు చేరుకుంది

## చౌటుప్పల్‌లో కదం తొక్కిన ట్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితులు

9 లో..



### చెప్పులు చెప్పుతున్న

## తిప్పలు...తెల్లారక ముందే బారులు

6 లో..

యూరియా... ఇప్పుడు ఏరైతు నోట పలికే మాట ప్రసుత్తం ఇదే పదం వినిపిస్తుంది. రెండు కట్టల యూరియా కోసం రైతులు తెల్లవారుజామున వచ్చి ప్యాక్స్ కార్యాలయాల వద్ద వరుసలో నిలబడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి .నిడమనూరు మండలానికి రెండు రోజులుగా యూరియా రాకపోవడంతో శుక్రవారం యూరియా ఇస్తున్నారనే సమాచారంతో రైతులు తెల్లవారకముందే నిడమనూరు, వెనిగండ్ల ప్యాక్స్ కార్యాలయాల వద్ద భారులు తీరారు. వెనిగండ్ల ప్యాక్స్ గోదాం వద్ద అయితే తెల్లవారుజామున మూడు గంటలకే రైతులు క్యూలో నిల్చున్నారు .తీరా యూరియా సమయానికి వారికి నిల్చునే ఓపికలేక చెప్పులను వరుసలో ఉంచి వాటి పక్కన కూర్చున్నారు.



# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం

**8 గేట్ల ద్వారా నీటి విడుదల**

**ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 117,240,క్యూసెక్కులు**

**ప్రాజెక్టు నీటిమట్టం 589.90 అడుగులకు చేరుకుంది**

**నాగార్జున సాగర్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు కొనసాగుతుంది,శుక్రవారం సాయంత్రానికి ప్రాజెక్ట్ అధికారులు 8 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర తెరిచి,నీటిని దిగకు విడుదల చేస్తున్నారు ,ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 117,240,క్యూసెక్కుల వరద నీరు కొనసాగుతుంది,ప్రాజెక్టు ఎనిమిది క్రస్ట్ గేట్ల ద్వారా 64,720,క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు,జూలై 27 న ప్రాజెక్టు గేట్లను ప్రారంభించారు, ఆగస్టు 7న రెండవసారి విడుదల చేశారు,మూడోసారి సెప్టెంబర్ 6 న నీటిని విడుదల చేశారు, సెప్టెంబర్ 12న మరోసారి ప్రాజెక్టు 8 గేట్లను తెరవడంతో ప్రాజెక్టుకు జలకల సంతరించుకుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగులు కాగా ప్రస్తుతం 589.90 అడుగులుగా ఉంది ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నిటి సామర్థ్యం 312.0450 కాగా ప్రస్తుతం నీటి సామర్థ్యం 311.7462 ఉంది.ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,495,క్యూసెక్కులు,కుడి కాలువ ద్వారా,10,000,క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 6,325, క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా2,400క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు గా కొనసాగుతుంది.ప్రాజెక్టు నుంచి దిగువకు 117,240 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు నాలుగవసారి జలకల సంభవించుకుంది తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాల నేపథ్యంలో,ప్రాజెక్టుకు మరింత వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని ప్రాజెక్ట్ అధికారులు వెల్లడించారు.

# జిల్లాలో యూరియా అక్రమ నిల్వ చేసిన,అధిక ధరకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**యూరియా ధరలను, స్టాక్ వివరాలను దుకాణం ఎదుట పట్టికలో ప్రదర్శించాలి**

**అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిస్తే**

**ఫర్టిలైజర్ షాప్ ల లైసెన్స్ రద్దు**

**నల్గొండ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సాగు దృష్ట్యా యూరియాను సకాలంలో రైతులందరికీ అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని, ఎవరైనా జిల్లాలో ప్రభుత్వ సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా రైతులకు అందకుండా అక్రమ నిల్వ చేసిన,ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయించినా, పక్కదారి పట్టించినా,ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవనీ జిల్లా ఎస్పి హెచ్చరించారు.ఇప్పటికే సుమారు పది ఫర్టిలైజర్స్ దుకాణాలలో టాస్క్ ఫోర్స్ బృందాలతో అకస్మిత తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా యూరియాను అక్రమ నిల్వలు చేసినట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిస్తే ఫర్టిలైజర్ షాప్ ల లైసెన్స్ రద్దు చేసి వారిపై పి.డి ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఫర్టిలైజర్స్ యజమానులు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా ధరలను, స్టాక్ వివరాలను దుకాణం ఎదుట పట్టికలో ప్రదర్శిం చాలని తెలిపారు. అలాగే యూరియాను కృత్రిమ కొరత సృష్టించకుండా రైతులకు సహకరిస్తూ ఉండాలని సూచించారు.



# కార్పొరేట్ శక్తుల మూలంగా చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయి

**స్థానిక వ్యాపారుల దుకాణాలను**

**ప్రజలు ప్రోత్సహించాలి**

**మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు**

**గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి)**

:వ్యాపారంగంలో కార్పొరేట్ శక్తుల ప్రవేశంతో చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయని,స్థానికంగా చిన్నచిన్న దుకాణాలు పెట్టుకున్న వాళ్ళు ఆర్థికంగా నష్టపోతున్నారని కాబట్టి ప్రజలు చిన్న దుకాణాలను ఆదరించి వారి వద్దనే వస్తువులు కొనుగోలు చేయాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి రెడ్డి అన్నారు.సూర్యాపేట జ్యువెలరీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షణీయమని ఆయన అన్నారు.శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ గార్డెన్స్ లో జరిగిన జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ మరియు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తక వ్యాపార సంఘాలు ఉద్యోగ సంఘాలలో ఏకగ్రీవం కావాలని వీటిలో రాజకీయ జోక్యం ఉండకూడదని అన్నారు.తాను మంత్రిగా పనిచేసినప్పుడు కూడా ఏనాడు అసోసియేషన్ల ఎన్నికలలో జోక్యం చేసుకోలేదని ఆయన అన్నారు.ఈనాడు ప్రపంచీకరణ కార్పొరేట్ శక్తుల ప్రవేశం మూలంగా చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆయన అన్నారు.పాల వ్యాపారం, కూరగాయల వ్యాపారం,హెయిర్ కటింగ్ సెలూన్లు వంటి వ్యాపారాలు,చిన్న చిన్న వ్యాపారాలలో కూడా నేడు పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు చొరబడుతున్నారని, ఇది పేదలు,మధ్య తరగతి వారు ఎక్కువగా వుండే భారత్ వంటి దేశాలకు ప్రమాదకరమని ఆయన అన్నారు. మనదేశంలో చిన్న వ్యాపారస్తులు మంచిగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు.కార్పొరేట్ శక్తుల మూలంగా కులవృత్తులు దెబ్బతింటున్నాయని ప్రపంచీకరణ ఆర్థిక విధానాల మూలంగా మొదట చేనేతరంగం దెబ్బతిన్నదని, తర్వాత వ్యవసాయ రంగ దెబ్బతిన్నదని, చిన్న చిన్న రైతులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా జరిగే నిరసనలకు తాను మద్దతిస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు.సూర్యాపేట జ్యువెలరీ అసోసియేషన్ సభ్యుల ఐకమత్యంగా పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినియోగదారులకు నాణ్యతగల మెరుగైన సేవలు అందజేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన జ్యుయలరీ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులను పలువురు ప్రముఖులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజి వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజి గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు , పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, ఉప్పల ఆనంద్ , అంతటి రాములు, గుణగంటి రాములు, పలువురు మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, జువెలరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మన్యం సింహాద్రి యాదవ్ కోశాధికారి బుర్లే మధుసూదన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# డీజిల్‌లో ఐసోబుటనాల్ మిశ్రమం

**ఇందన ధరల దృష్ట్యా ప్రయోగం**

**కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి**

**న్యూఢిల్లీ**

దేశంలో ఇంధన దిగుమతుల ఖర్చును తగ్గించేందుకు ఇథనాల్ కలుపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇ20 పెట్రోల్ వాడకం గురించి వాహనదారుల్లో ఉన్న అపోహలపై కేంద్రం క్లారిటీ- ఇచ్చింది. అయితే తాజాగా ఇథనాల్‌కు బదులుగా ఐసోబుటనాల్‌ను డీజిల్‌లో కలపనున్నట్లు- కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. డీజిల్‌లో ఇథనాల్‌ను కలిపే ప్రయోగం విజయవంతం కాలేదని.. అందువల్ల దానికి బదులుగా ఐసోబుటనాల్ మెరుగైనది గుర్తించినట్లు- చెప్పారు. డీజిల్‌లో ఇథనాల్ మిక్స్ చేసినప్పుడు ఇంజిన్ సమస్యలతో పాటు- కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయని చెప్పారు. బయోఫ్యూయల్ మిక్సింగ్ విదేశీ కరెన్సీని ఆదాచేయటంతో పాటు- భారీ ఫ్యూయెల్ బిల్లుల నుంచి ఉపశమనం కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పెట్రోల్ లో ఇథనాల్ మిక్సింగ్ పై సోషల్ మీడియాలో తనపై కావాలనే తప్పుడు ప్రచారం కొనసాగించాలని గడ్కరీ ఇటీవల అన్నారు. అవి పూర్తిగా పెట్రోల్ లాబీ స్పాన్సర్ చేసిన పెయిడ్ ప్రచారం అన్నారు గడ్కరీ. ఊ20 ఇంధనానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ప్రేరేపించబడిందని అన్నారు. ఇథనాల్ వల్ల వాహనాల ఇంజన్ల పాడవుతాయనం పూర్తిగా నిరాధారమైనదిగా కొట్టిపడేశారు. కానీ కొందరు నిపుణులు మాత్రం ఇథనాల్ వల్ల పాత వాహనాల్లో ఇంజిన్లో తుప్పు, రబ్బర్ భాగాలు పడవటం జరుగుతుందని అంటున్నారు. మైలేజ్ కూడా దెబ్బతింటు-ందని చెబుతున్నారు. ప్రస్తుతం డీజిల్ విషయంలో ఐసోబుటనాల్ కలపాలనుకోవటానికి కారణం అందులో ఇథనాల్ కంటే ఎక్కువ ఎనర్జీ ఉండటమే. డీజిల్‌లో కలిపినప్పుడు ఇంజిన్ పనితీరు మెరుగుపడి కాలుష్యం కూడా తగ్గినట్లు- గుర్తించారు. ఇథనాల్ మాదిరిగానే ఐసోబుటనాల్ కూడా చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి తయారు చేస్తారు. ఇక్కడ అసలు సమస్య ఏంటంటే ఐసోబుటనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడమే. దీని శుద్ధికి కర్మాగారాలకు నూ టెక్నాలజీ అవసరం ఉందని తెలుస్తోంది.

# జిపిఓల బాధ్యతల స్వీకరణ



**మునగాల సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి:-**

మునగాలమండలంలోని రెవెన్యూ గ్రామాల వారిగా నూతనంగా నియామకమైన గ్రామ పాలనఅధికారులు(జిపిఓ) లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు స్థానిక తహసీల్దార్ సరిత తెలిపారు.మండలానికి ఏడుగురు గ్రామ పాలన అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నియామకం కాగా వారికి రెవెన్యూ గ్రామాల వారీగా బాధ్యతలు అప్పగించినట్లు ఆమె తెలిపారు, పి.పాపయ్య( గణపవరం ,కొక్కిరేణి), ఎస్.కే బాలసైదా (మాధవరం నేలమర్రి)వి.రవితేజ (ఆకుపాముల)పి.గోపీనాథ్ (బరకత్ గూడెం)బి.జానకి రాములు (మునగాల),డి.పద్మ (తాడువాయి, కలకోవ,ఎస్ఎంపేట)ఎం.అనంతయ్య (రేపాల) గ్రామ పాలనఅధికారులుగా బాధ్యతలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు, ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ లు రామారావు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ బోయిన రాంబాబు జన్మదిన వేడుకలు



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి ):**

నార్కట్ పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మేడ బోయిన రాంబాబు యాదవ్ జన్మదిన సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడ్డం పశుపతి, మాదాసు నరసింహ, విజయ్, తిరుగుడు రవి, బత్తుల పాండు, కొండయ్య, పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు

కోదాడ టౌన్, సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి)

కోదాడ సబ్ డివిజన్ పరిధిలోని కోదాడ హుజూర్నగర్ రెండు నియోజకవర్గాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ బోర్డర్ నుండి అక్రమంగా ఇసుక లారీలో కానీ ట్రాక్టర్లలో గాని తరలిస్తే వాహనాలను సీజ్ చేసి నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కింద కేసులు నమోదు చేస్తామన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేసిన, పేకాట ఆడిన, పశువుల అక్రమ రవాణా వండి వాటిపై ఉక్కు పాదం మోపుతమన్నారు. అక్రమ వ్యాపారాలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని ఇట్టి విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. గంజాయి, పేకాట, పశువులు, ఇసుక అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడే వారి తమ కార్యాలయం నెంబర్



8790207855 కు గాని జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్8712686057 లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# గోండ్రియాల సొసైటీ చైర్మన్ గా బుర్ర నర్సింహారెడ్డి ఎన్నిక

**అనంతగిరి, సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :**

మండల పరిధిలోని గోండ్రియాల గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన బుర్ర నరసింహా రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన చేత సీఈవో రమేష్ సంతకాలు తీసుకున్నారు.గోండ్రియాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ను తొలగిస్తూ నూతన చైర్మన్ గా బుర్ర నరసింహా రెడ్డినీ నియమిస్తూ జిల్లా సొసైటీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.చైర్మన్ గా ఎంపికైన బుర్ర నరసింహారెడ్డి కి కష్టపడి పనిచేసిన వ్యక్తిగా మండలంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ తనదైన శైలిలో చురుకైన పాత్ర వహించారు.రెండు పర్యాయాలు సొసైటీ చైర్మన్గా వ్యవహరిస్తూ 25 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో సొసైటీ



అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తిని చైర్మన్గా తీసుకోవడం పట్ల డైరెక్టర్లతోపాటు పలువురు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గొండ్రియాల సొసైటీ చైర్మన్ గా మూడోసారి అవకాశాన్ని కల్పించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అధికారులు నాపై ఉంచిన నమ్మకాన్ని సద్వినియోగం చేసుకుంటూ సొసైటీ అభ్యున్నతకు కృషి చేస్తానని అన్నారు.రైతుల పట్ల సత్ప్రవర్తనతో సొసైటీని ముందుకు తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు వడకొప్పుల పూర్ణయ్య,నెల్లూరి వెంకటప్పయ్య, ఏలూరు నాగయ్య,నెల్లూరి నరసింహారావు, చుంచు లక్ష్మి, మాగి యాకోబు,బట్టా కొండల్ రావు,బానోతు రాము,పాలపాటి యేసోబు,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పివైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### మోకాళ్ల రమేష్, కోలా లక్ష్మీనారాయణ పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):**

దేశ, రాష్ట్ర రాజకీయాల్లో యువకుల పాత్ర ప్రధానంగా ఉంటేనే సమాజ నిర్మాణంలో మార్పుల సంభవిస్తాయని ఆ దిశగా యువకులు రాజకీయంగా చైతన్యవంతులు అవ్వాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక లాల్ బంగ్లాలో రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నటువంటి యువకులను పాలకవర్గాలు వారు అధికారంలోకి రావడం కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్నారు



తప్ప రాజకీయంగా యువకులను చైతన్యవంతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. యువకులు రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులైనప్పుడు మాత్రమే సమాజంలో మార్పులు, అభివృద్ధి ముందుకు సాగుతుందని ఆ దిశగా యువకులు రాజకీయంగా చైతన్యవంతులు అవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కులం, మతం, హింస, అశాంతి లాంటి కుళ్ళిన సమాజంలో ప్రగతిశీల యువకులు అత్యంత చైతన్యంతో యువజన పోరాటాలు నిర్మించి నూతన సమాజ నిర్మాణంలో ముందు వరుసలో ఉండాలనేది ప్రగతిశీల యువజన సంఘం భావిస్తుందని ఆదిశగా ఈనెల 25, 26 న కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ప్రగతిశీల భావాలు కలిగిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, సహాయ కార్యదర్శి వీరబోయిన రమేష్, కోశాధికారి బండి రవి, నాయకులు సురేష్, మధు, మహేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశానికే తలమానికం: సిపిఐ

### కట్కూరి సుశీలమ్మ రామచంద్రారెడ్డి విగ్రహం సమీపంలో నినాదాలు చేస్తున్న నాయకులు

**ఆలేరు, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశానికే తలమానికమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. ఈనెల 11 నుంచి 17 వరకు సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఆలేరు పట్టణ బస్టాండు వద్ద కట్కూరి సుశీలమ్మ రామచంద్ర రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కట్కూరి దంపతుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. రజాకార్లకు, దేశముకులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన ఘనత కట్కూరి దంపతులదే అని పేర్కొన్నారు.ఈ వారోత్సవాల్లో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, రాజు, రవి, పోతు ప్రవీణ్, సామి, ఆంజనేయులు, శీను, జంగసరళ, నీలమ్మ, మోతే భవాని, సంపత్, జార బిక్షపతి, పూలమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణం ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

పర్యావరణాన్ని పరిరక్షించాల్సి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలని వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీంద్రరావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు అన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలన్నారు. శుక్రవారం పట్టణం లోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ కార్య క్రమంలో భాగంగా గ్రీన్ ఇన్‌ప్రాస్టక్చర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సి జి ఆర్ సంస్థ (కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్) 36లక్షల మొక్కలు నాటడమే కాకుండా 10 లక్షల మంది పిల్లలకు మొక్కలు ఇవ్వడం జరిగింది.పిల్లలచే 50 లక్షల పైగా సీడ్ బాల్స్ తయారు చేయించి నల్లమల అడవుల్లో, అడవి ప్రాంతంలో మొక్కలను వేయడం జరిగింది. ప్రతి నీటి బొట్టును, గాలి ని కలుషితం కాకుండా సరంక్షణ చేయాలి, ఔషధ తోటలు, వృక్షారోపణ వంటి అం శాలపై విద్యార్థిని విద్యార్థులకు పచ్చదనం ప్రాధ్యాన్యతను వివరించారు. పాఠశాలలో గ్రీనరీ, హెర్బల్ పార్క్ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు. అనంతరం విద్యార్థులతో గ్రీన్ ప్రతిజ్ఞ చేయించారు. పదవ తరగతి విద్యార్థులకు "విద్యార్థి సక్సెస్" అంశంపై మోటివేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి .సలీమ్ షరీఫ్, డీఎస్ఓ దేవరాజ్,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు






డి. మార్కండేయులు, మెంటార్ టీచర్ బడుగుల సైదులు,సీజీఆర్ జిల్లా కో. ఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఉపాధ్యాయులు లింగయ్య రామకృష్ణ వీర బ్రహ్మచారి చిన్నప్ప జానకి రామ్ పద్మావతి ఇందిర సరిత పాఠశాల సిజిఆర్ టీం లీడర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కన్నెగంటి రంగయ్య మృతి

## నేడు యాద్గార్ పల్లి లో అంత్యక్రియలు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 12,( ప్రజాజ్యోతి):**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కన్నెకంటి రంగయ్య (108) అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాదులోని ఉప్పల్ లో ఉండే తనకుమారుడి ఇంట్లో మృతి చెందారు. రంగయ్య కు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి గ్రామానికి చెందిన కన్నెకంటి రంగయ్య నాటి వీర తెలంగాణ రైతాగ సాయుధ పోరాటంలో దళ కమాండర్ గా పనిచేసి ఎన్నో పోరాటాలు సాగించారు. ఆరు సంవత్సరాల పాటు మహారాష్ట్ర ఔరంగాబాద్ జైల్లో గడిపారు. ముసీరాబాద్ జైల్లో 2 సంవత్సరాలు జైలు జీవితాన్ని గడిపారు. 4 ఏళ్లు అజ్ఞాతంలో ఉండి నాటి సాయుధపోరాటాన్ని నడిపించారు. నిజాం నవాబులకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేశారు. యాదగిరి పల్లి, కాలువపల్లి, ఉట్లపల్లి, తక్కెలపాడు, తడక మల్ల గ్రామాలలో పార్టీ నిర్మాణం కోసం విశిష్ట కృషి చేశారు. చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పనిచేశారు. చివరి వరకు పార్టీ నిర్మాణం, బలోపేతం కోసం సూచనలు సలహాలు ఇచ్చారు. సర్పంచ్ వ్యవస్థ ఏర్పడగానే మొదటిసారి యాద్గార్పల్లి సర్పంచ్ గా ఎన్నికయ్యారు, మండల వ్యవస్థ ఏర్పాటు గాని మొదటిసారిమిర్యాలగూడ ఎంపీపీగా పని చేశారు. అనంతరం సింగల్ విండో వైస్ ఛైర్మన్ గా కూడా పనిచేసిన రంగయ్య మిర్యాలగూడ మండలంలో అందరికీ సుపరిచితుడు.

## నేడు యాదగిరిపల్లిలో అంత్యక్రియలు:-

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కన్నెకంటి



రంగయ్య అంత్యక్రియలు నేడు మిర్యాలగూడ మండలంలోని యాదిగిరి పల్లి గ్రామంలో జరగను న్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం రాత్రి హైదరాబాదు నుండి మృతదేహాన్ని యాద్గర్ పల్లికి తీసుకొచ్చారు. ఆయన మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్,సిపిఎం పట్టణం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రడ్డి భావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు పాదూరు శశిధర్ రెడ్డి, రేమిడాల పరుశురాములు, సీతారాములు, వినోద్ నాయక్, వరలక్ష్మి, అయూబ్, రొండి శ్రీనివాస్ గ్రామ సిపిఎం నాయకులు కన్నెకంటి రామకృష్ణ, వస్కుల సూర్యం, సీతారాములు, పిల్లుట్ల సైదులు, నీరజ, భవాని తదితరులు సంతాపం ప్రకటించారు.

# మున్నూరు కాపు సంఘం నాయకులు ముందస్తు అరెస్టు

**గుండాల సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని మున్నూరు కాపు సంఘ నాయకులను స్థానిక పోలీసులు హైదరాబాద్ లో గాంధీభవన్ ముట్టడి కార్యక్రమానికి హాజరు కాకుండా పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్లో మున్నూరు కాపు సంఘం నాయకులను గృహనిర్బంధం చేసినారు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా మండల నాయకులను నిర్బంధించారు ఈ సందర్భంగా గుండాల మండల సంఘం అధ్యక్షులు ఆవుల సురేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఇచ్చిన మాట ప్రకారం సంఘం



సభ్యుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ప్రతి జిల్లా కేంద్రంలో సంఘం ప్రత్యేక హాస్టల్ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆవుల శ్రీనివాస్ ఆవుల వేంకన్న శ్రీరాముల ఉప్పలయ్య అనంతుల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో మునిగిన ఇండ్లను సందర్శించిన కల్లూరి.

**ఆలేరు సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):**

ఆలేరు పట్టణంలో నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా పలు కాలనీల్లోని ఇళ్లు నీట మునిగాయి. ఈ పరిణామంపై స్పందించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి శుక్రవారం మున్సిపల్ 11వ, 12వ వార్డులను సందర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.దాదాపు 40 కుటుంబాలకు సహాయాన్ని అందజేసిన రాంచంద్రా రెడ్డి, బాధితుల సమస్యలను ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకుని తగిన నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షుడు మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మాజీ ఆర్టీఏ సభ్యుడు పంతం కృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మొరిగడి వెంకటేష్, బాలస్వామి, రామకృష్ణ,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రైతులకు యూరియా కోసం తప్పని తిప్పలు

**వలిగొండ సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

సరైన సమయంలో రైతులకు యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారు.రైతులు వ్యవసాయమే సర్వస్వ%శీ% అని భావించే రైతులు సమయానుకూలంగా పంటకు యూరియా వేయకపోతే పంట దిగుబడి పడిపోతుందని ఆవేదన చెందుతున్నారు. స్థానిక పిఏసిఎస్ వద్ద యూరియా కోసం రైతులు శుక్రవారం ఉదయం



నుండి లైన్లో నిలుచున్నారు. ఈ రోజు 440 బస్తాల యూరియా దిగుమతి కావడంతో రైతులకు వ్యవసాయ అధికారులు పిఏసిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతి రైతుకు రెండు బస్తాల చొప్పున రైతుల పట్టా పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు జిరాక్సులు తీసుకొని పంపిణీచేశారు.అధికారులు వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని కోరారు.

# భూములు క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలి

**– సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు**

**గుండాల సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):**




గుండాల మండలంలో భూముల క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గుండాల మండల తహశీల్దార్ కార్యాలయానికి జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ గుండాల మండల పరిధిలో నవాబుపేట రిజర్వాయర్ కింద సాగునీటి కాలువల కోసం రెండుసార్లు భూములు కోల్పోయిన రైతుల రికార్డులు వెంటనే సరి చేయాలన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో కులము, ఆదాయము,కుటుంబ సభ్యుల ధ్రువీకరణ,రేషన్ కార్డులలో పేర్లు మార్పులు చేర్పులు,పౌతీ,ముటేషన్,ఆర్ఎస్ఆర్ సవరణ,పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పులు సరి చేయడంలో సిబ్బంది తీవ్ర జాప్యం చేస్తున్నారని వివరించారు. అధికారులు సమయపాలన పాటించడం లేదని రెవెన్యూ కార్యాలయంలో పనుల జాప్యాన్ని నివారించి వేగవంతం చేయాలని,దానికి అనుగుణంగా పరిపాలన సౌలభ్యం కొరకు అదనపు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లను గ్రామ పరిపాలన అధికారులను నియమించాలని,ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ కోరారు.

# క్రిష్ణవేణి విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక

**రామన్నపేట,సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ లో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి రిమ్ షా సదాఫ్ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి కి ఎంపికైనట్లు పాఠశాల క్యారెస్పండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ లో జిల్లా వ్యాప్తంగా 24 పాఠశాలలు పాల్గొనగా రామన్నపేట క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి రిమ్ షా సదాఫ్ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి కి ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ ప్రకటించినట్లు ఆయన తెలిపారు. జిల్లా



స్థాయి సెమినార్ లో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థి రిమ్ షా ను, గైడ్ టీచర్ పి.మురళిని పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, పాఠశాల ఉపాధ్యాయులు రషీద్, శ్రీనివాస్, మల్లేష్, అలీం, ప్రవీణ్, పూనం దాస్, ఉమారాణి, లక్ష్మీదేవీ, మహాలక్ష్మీ, లావణ్య, వినోద, ఫరియా, విజయలక్ష్మి, కరుణ, శ్రావణి, మమత తదితరులు అభినందించారు.

# విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలి

**బాలికల వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం**

**ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి**

**వసతి గృహ సంక్షేమ అధికారి బీ రుక్మిణి**



**కోదాడ టౌన్,సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం వసతి గృహాల్లో చదువుకునే పేద విద్యార్థులకు అనేక సదుపాయాలు కల్పిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారి బీ. రుక్మిణి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ లో గల ఎస్సీ బాలికల వసతిగృహం (ఏ) లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సెలవు రోజుల్లో విద్యార్థులు ఇంటికి వెళ్లిన సమయాల్లో తల్లిదండ్రులు సెల్ ఫోన్ కు పిల్లలను దూరంగా ఉంచాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వసతిగృహాల్లో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నదని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయురాలు జ్యోతి వసతి గృహ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# మల్లేశ్వరమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి, పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 12,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు తిరునగరు గంగాధర్ సతీమణి, మాజీ మున్సిపల్ చైర్మన్ భార్గవ్ తల్లి అయిన మల్లీశ్వరమ్మ అనారోగ్యంతో మృతి



చెందగా శుక్రవారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆమె పార్ధీవ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మల్లీశ్వరమ్మ అంతిమయాత్రలో భాస్కర్ రావు పాడేమోశారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,ఏ. నాగార్జున చారి, ఎండి మగ్దుంపాషా,తిరం దాసు విష్ణు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాం ఏచూరి వర్ధంతి

**వలిగొండ సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలకేంద్రంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భముగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మార్క్సిస్టు మహా మేధావి అని, ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. దేశాన్ని పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్ట్ పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామీ,గర్దాసు నరసింహ, కందడి సత్తిరెడ్డి,కొండే కిష్టయ్య, దుబ్బ లింగం, దొడ్డి బిక్షపతి,సిర్పంగి



శ్రీరాములు,రాధారపు మల్లేశం,వేముల లక్ష్మయ్య, శీలం ఇందిర,కర్నాటి మత్స్యారాణి,భూమి బాలశంకర్,రుద్రపల్లి రామలింగం,బొడ్డు శంకర్, పెద్ద బోయిన భీమరాజు, రేపాక ముత్యాలు,కందుల మత్స్యగిరి, కోరగొని మహేష్,వేముల నాగరాజు,బుగ్గ ఉదయ్, శోభ,జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచండి - ఎమ్మార్పీఎస్

## ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ అనుబంధాల సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముట్టడి



**చింతలపాలెం సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఫింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముట్టడిలో భాగంగా చింతలపాలెం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత, బీడీ కార్మికులకు వరుసగా రూ.4000, వికలాంగులకు రూ.6000 వరకు పెంచే వరకు ఉద్యమం ఆగదని నాయకులు స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలచంద్రుడు మాదిగ, యేసు మాదిగ, గోపి మాదిగ, రామారావు మాదిగ, వెంకటేశ్వర్లు మాదిగ, విజయ్ మాదిగ, సైదులు మాదిగ, రవీందర్ మాదిగ, నాగేశ్వరరావు, శంబయ్యతో పాటు వృద్ధులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలి

### పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గోశిక వెంకటేష్

**రామన్నపేట,సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**



చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గోషిక వెంకటేశం ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత కార్మికుల వద్ద నుండి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వస్త్రాలు కొనుగోలు చేయడం లేదన్నారు. చేనేత మగ్గాల మీద ఆధారపడి జీవించే కార్మికులు చావే శరణ్యంగా భావించి వందకు పైగా కార్మికులు చనిపోయారు అన్నారు. కార్మికులకు పనులు లేక కూరగాయలు దుకాణాలు, వాచ్మేన్ లుగా, చిరు ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగించే పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అంగన్వాడీ కేంద్రాల్లో నెలలో 8 రోజులు చేనేత వస్త్రాలు ధరించే విధంగా ప్రకటన విడుదల చేయాలన్నారు. వెంటనే పద్మశాలి సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## తెలంగాణ వీర పుత్రుడు కామ్రేడ్ గట్టు గోపాలకృష్ణయ్యని కన్న కరివిరాల.

నడిగూడెం ,సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి:
తెలంగాణ వీర పుత్రుడు కామ్రేడ్ గట్టు గోపాల కృష్ణయ్య గారినీ కన్నా కరివిరాల గ్రామం చరిత్రలో నిలిచిపోయిందని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈరోజు శుక్రవారం నడిగూడెం మండలం కరీవిరాల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గట్టు గోపాల కృష్ణయ్య గారి స్థూపం వద్ద జెండా ఎగరవేసిన సీనియర్ కామ్రేడ్ పుచ్చ అంజయ్య ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ సనాతన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన గట్టు గోపాలకృష్ణయ్య గారు పేద రైతులు హరిజనుల హక్కుల కోసం జమీందారు, జాగిరుదారులు నైజాం సర్కారు, బ్రిటీ సైన్యం మీద పోరాటం చేసి రహస్య జీవితం గడుపుతూ తెలంగాణ సాయుధ పోరాటాల్లో పాల్గొంటున్న సమయంలో 1948 జనవరి 22వ తారీఖున నైజాం సర్కారు, బ్రిటిష్ సైన్యాలు కలిసి అత్యంత కిరాతకంగా కాల్చి చంపి ఆయన మృతదేహాన్ని కుటుంబానికి కూడా అప్పగించలేదని అలాంటి గొప్ప విప్లవకారున్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమ సమాజ మార్గంలో పాల్గొనాలని అన్నారు. అనంతరం ఆల్ ఇండియా సిపిఎం మాజీ కార్యదర్శి ప్రథమ వర్ధంతి సందర్భంగా



కామ్రేడ్ సీతారమ్ ఏచూరికి విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కమిటీ సభ్యుల ఎస్కే మస్తాన్ సంపత్ పిచ్చయ్య, శాఖా కార్యదర్శి కేస గాని భద్రయ్య, పుచ్చ అంజయ్య, గార్లపాటి వెంకట్ రెడ్డి ,చింతకుంట్ల వెంకటరెడ్డి, పిచ్చయ్య రణబోతు రాంరెడ్డి,బొల్లం పుల్లయ్య, మిడిదొడ్డి గురవయ్య, బెల్లంకొండ శంకర్,గుమ్మడిదల సత్యం, చింతలపాటి బక్కమ్మ తదితరులు పాల్గొన్నారు

# చెప్పులు చెప్పుతున్న తిప్పలు...తెల్లారక ముందే బారులు

**-వెనిగండ్లలో ప్యాక్స్ గోదాం వద్ద చెప్పులను వరుసలో పెట్టిన రైతులు**

**- నిడమనూరు ప్యాక్స్ కార్యాలయం వద్ద వరుసలో నిల్చున్న రైతులు**

**నిడమనూరు,సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): యూరియా...**

యూరియా... ఇప్పుడు ఏరైతు నోట పలికే మాట ప్రసుత్తం ఇదే పదం వినిపిస్తుంది. రెండు కట్టల యూరియా కోసం రైతులు తెల్లవారుజామున వచ్చి ప్యాక్స్ కార్యాలయాల వద్ద వరుసలో నిలబడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి .నిడమనూరు మండలానికి రెండు రోజులుగా యూరియా రాకపోవడంతో శుక్రవారం యూరియా ఇస్తున్నారనే సమాచారంతో రైతులు తెల్లవారకముందే నిడమనూరు, వెనిగండ్ల ప్యాక్స్ కార్యాలయాల వద్ద భారులు తీరారు. వెనిగండ్ల ప్యాక్స్ గోదాం వద్ద అయితే తెల్లవారుజామున మూడు గంటలకే రైతులు క్యూలో నిల్చున్నారు .తీరా యూరియా సమయానికి వారికి నిల్చునే ఓపికలేక చెప్పులను వరుసలో ఉంచి వాటి పక్కన కూర్చున్నారు.

**-కార్యాలయాల వద్దే నిద్రః**




నిడమనూరు ప్యాక్స్ శుక్రవారం యూరియా ఇస్తారనే సమాచారంతో రైతులు గురువారం రాత్రినే వచ్చి, సోసైటి కార్యాలయం సమీపాన ఉన్న నిడమనూరు బస్టాండులో నిద్రపోయారు తెల్లవారకముందే లేచి ప్యాక్స్ కార్యాలయం వద్ద వందల కొద్ది మంది బారులు తీరారు. శుక్రవారం నిడమనూరు ప్యాక్స్ కార్యాలయంలో రెండు లారీలు, వెనిగండ్ల ప్యాక్స్ ఒక లారీ, అదే విధంగా గుంటిపల్లి అగ్రోస్ రైతుసేవా కేంద్రంలో ద్వారా ఒక యూరియా (444 బస్తాలు) యూరియాను పంపిణీ చేశారు. శనివారం కూడా నిడమనూరుకు రెండు లారీలు, వెనిగండ్లకు ఒక లారీలతో పాటు ముప్పారం రైతు వేదికకు ఒక లారీలోడ్ చొప్పున యూరియా వస్తుందని ఏవో మునికృష్ణయ్య తెలిపారు.



# తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

### - భూభారతిలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

**గుండాల సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

భూభారతిలో దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయం ముందు ఉన్న లబ్ధిదారుతో మాట్లాడి మీకు ఏ సమస్యలు ఉన్నాయి ఆఫీస్ ముందు ఇంతమంది ఎందుకు కూర్చున్నారు మీ పనులు ఏమిటి మీ పనులు చేయడానికి డబ్బులు అడుగుతున్నారా మాకు తెలియజేయాలని ప్రతి ఒక్కరితో మాట్లాడి వివరాలు సేకరించారు అనంతరం కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడుతూ ఎవరైనా ఎంతటి వారైనా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సమస్య పరిష్కరించకుంటే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు ఉంటాయని ప్రతి ఒక్క లబ్ధిదారునికి సమాధానం చెప్పవలసిన బాధ్యత మనందరిపై ఉందని మనం వారి సమస్యలు తీర్చడానికి ఉన్నామని అన్నారు సిబ్బంది అందరూ ఒకే మాటపై ఉండి సమస్య పరిష్కరించాలని అన్నారు రేషన్ కార్డులు ఆదాయము కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే అందజేయాలని అన్నారు ఇతర సమస్యల కోసం వచ్చిన వారే చాలామంది ఉన్నారని వాళ్ళని ఆఫీసు ముందు ఉండకుండా సిబ్బంది వారికి అందుబాటులో ఉండి సమస్య పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్ హరికృష్ణ డిప్యూటీ తాసిల్దార్ నీలిమ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆర్ఐ ప్రభుదాస్ జూనియర్ అసిస్టెంట్లు కృష్ణ వెంకన్న యాదగిరి ఉమా మాధవి తదితరులు ఉన్నారు.



# నెత్తురోడుతున్న జగదేవపూర్ (రహదారి) చౌరస్తా..

## ప్రాణాలు కోల్పోతున్న ప్రయాణీకులు - పట్టించుకోని అధికారులు

**భువనగిరి,సెప్టెంబర్ 12**










(ప్రజాజ్యోతి)భువనగిరి - ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారి జగదేవపూర్ చౌరస్తా రోడ్డు ప్రమాదాలతో రక్త సిక్త మవుతుంది.ఈ రహదారి ప్రధాన చౌరస్తాపై తరుచూ ఏదో ఓ చోట ప్రమాదాలు సంభ విస్తూనే,ఉన్నాయి.ఫలితంగా రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. రోజు రోజుకు,వాహనాల రద్దీ పేరగడం,మితి మీరిన వేగంతో ప్రయాణించడమే ప్రమాదాలకు ప్రధానణకారణంగా చెప్పవచ్చు.రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రయాణీకులు దుర్మరణం పాలవగా.. మరెంతో,మంది కాళ్లు, చేతులు పోగొట్టుకుని వికలాంగులుగా మారుతు న్నారు.సంతోషంగా గమ్య స్థానాలకు చేరుకోవల్సిన వారు డ్రైవర్ల నిర్లక్ష్యం,అతివేగం కారణంగా మార్గమధ్యలోనే మృత్యుఒడిలోకి జారుకుని, కుటుంబసభ్యులకు గుండెకోత మిగుల్చుతున్నారు.కుటుంబాన్ని పోషించాల్సిన పెద్ద దిక్కు రోడ్డు,ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబ సభ్యులను వీధిన పడే స్తున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జగదేవపూర్ చౌరస్తాపై నిత్యం చిన్నచిన్న ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉంటాయి. ముఖ్యంగా వరంగల్ - హైదరాబాద్ జాతీయ రహదారి నుండి భువనగిరి - ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారికి అను,సంధానంగా ఉన్న జగదేవపూర్ చౌరస్తాలో తరుచు ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి.ఈ ప్రాంతాల్లో గతంలో మేజర్ రోడ్డు ప్రమాదాలు సంభవిం చాయి.ఒక్కో ప్రమాదంలో ఇద్దరు నుంచి ముగ్గురు నలుగురు వరకు దుర్మరణం పాలయ్యారు.దీనికి ప్రధాన కారణం డ్రైవర్ల అజాగ్రత్త. అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయటమేనంటూ పలువురు పేర్కొంటున్నారు. దీంతో వారంలోనే మూడు నుంచి నాలుగు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.



### భువనగిరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తాజాగా జగదేవపూర్ చౌరస్తాలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బొమ్మల రామారం మండలం చీకటి మామిడి,గ్రామానికి చెందిన గెనారం,(42) చీకటి మామిడి నుండి బైక్ పైన భువనగిరి జిల్లా కేంద్రానికి వచ్చాడు.ఈ క్రమంలో జగదేవపూర్ చౌరస్తా వద్దకు,రాగానే సిమెంట్ మిక్సర్ లారీ ఢీకొని తలపై నుంచి వెళ్లడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని,స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. వెనుక కూర్చున్న మరో వ్యక్తికి కూడా గాయలవ్వగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.మృతుడు గనెరాం భాధ్యతయుతంగా హెల్మెట్ ధరించిన కూడా మృత్యువు వరించింది.






### పెరుగుతున్న ప్రమాదాలు.

పోలీసుల నిర్లక్ష్యంతో డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వాహనాలను నడపటంతోనే రోజురోజుకు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఇటివలే జగవదేవపూర్ నుంచి వస్తున్న ఓ భారీ వాహనం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని జగదేవపూర్ చౌరస్తా వద్ద నిలుచోని ఉన్న ప్రయాణికులను ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలపాలయ్యారు.ఇంతకు ముందు ఇదే చౌరస్తాలో లారీ ఢీకొని ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు.ఇలా నిత్యం ఏదో ఒకచోట ప్రమాదం జరగడంతో పదుల సంఖ్యలో మృతి,చెందగా చాల మంది గాయాలపాలయ్యారు. తాజాగా మరో ప్రమాదం సంభవించింది.ఇలా ఈ చౌరస్తాలో ఇలా తరుచూ రోడ్డు ప్రమాదాలు సంభవించి, జగదేవపూర్ చౌరస్తా తరుచు నెత్తురోడుతుంది.స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులు పట్టించుకొని రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని లేదా నూతనంగా నిర్మించి,ఇకముందు యాక్సిడెంట్లు కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎన్నికల్లో విజయం సాధించిన టి ఆర్ ఎస్ కె వి ప్యానల్ ను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 12,( ప్రజాజ్యోతి ):**

మాడుగుల పల్లి మండలం కుక్కడం వద్దగల విశాఖ ఇండస్ట్రీస్ లోని ఎంప్లాయిస్ యూనియన్ కు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం( బి ఆర్ టి యు ) సభ్యులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఘనంగా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్కెవి, ఐఎన్టీయూసీ అనుబంధంగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేసి మొత్తం 70 ఓట్ల గాను 43 ఓట్లతో ప్రత్యర్థి సిఐటియు పై విజయం సాధించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కొత్తగా ఎన్నికైన యూనియన్ సభ్యులు కృషి చేయాలని కోరారు. వారికి తాను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు సామ వెంకన్న, సభ్యులు మేడి సుందర్, ఎన్ వేణు, ఎన్ నాగయ్య, ఎస్ వెంకన్న, వై శేఖర్,పి శ్రీనివాస్, రామలి ంగయ్య మల్లేష్,విజయ్, కందుల శ్రీనివాస్, బాలు నాయక్ భాస్కర్,నల్లగొండ శ్రీను, అఫ్జల్,కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లీశ్వరమ్మకు ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 12,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు తిరునగరు గంగాధర్ సతీమణి, మిర్యాలగూడ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాతృమూర్తి అయిన తిరునగర్ మల్లీశ్వరమ్మ పార్థివదేహానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ), ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్, ఎం సి కోటిరెడ్డి లతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ గంగాధర్ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మల్లీశ్వరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్, పట్టణానికి చెందిన రైస్ మిల్లర్స్ కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, గౌరు శ్రీనివాస్, రంగ రంజిత్, గుడిపాటి నవీన్, రంగా శ్రీధర్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకు ఉద్యోగికి బదిలీ వీడ్కోలు సన్మానం

**పెన్ పహాడ్ మండలం సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మండల ప్రజలకు క్యాషియర్ గా సేవలందించి బదిలీపై వెళ్తున్న బ్యాంకు ఉద్యోగి దమ్మ ప్రశాంత్ ను బ్యాంకు మేనేజర్ సురుగురు ప్రమోద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రశాంతను సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రశాంత్ 2021 నుండి గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించి నిజాంబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ సేవలందించిన ప్రజల మన్ననలు పొందాలని అదేవిధంగా ప్రశాంత్ కూడా అక్కడ ప్రజలకు ఉత్తమ సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు అంతకుముందు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పాముల రవి, అసిస్టెంట్



ప్రాజెక్టు అంజయ్య, ఎమ్మెస్ అకౌంటెంట్ స్వరూప, బ్యాంకు మిత్ర ఒగ్గు సుధా, సిబ్బంది బొడ్డుపల్లి సైదులు, బ్యాంకు మిత్ర ఒగ్గు సుధ సోమన్న, వివోఏలు చనగాని మమత, వెన్న సరిత, జయమ్మ, గ్రామ ప్రజలు నునావత్ విజయ్ ,జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్మెంట్ కు నిబంధనలు పెడితే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతాం..!

## - బీసీ నేత లింగంగౌడ్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 12,( ప్రజాజ్యోతి ):**

ఫీజు రీయింబర్స్మెంట్ పై అనేక రకమైన ఆంక్షలు విధించారంటూ వస్తున్న వార్తలపై బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పదివేల లోపల ర్యాంకు వచ్చిన వారికే పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ మంజూరు అని నిబంధన పెట్టడం వలన పదివేల పైన ర్యాంకులు వచ్చిన వేల మంది బీసీ విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమైనారని, ఇప్పుడు ఫేషియల్ బేస్డ్ అటెండెన్స్, 75 శాతం హాజరు, ప్రధాన సబ్జెక్టుల ఉత్తీర్ణత మొదలగు కండిషన్లు పెట్టడం వల్ల కుటుంబ సమస్యలు ఆర్థిక



సమస్యలు, మరి ఇతర సమస్యల తో సతమతమయ్యే బడుగు బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని బడుగు బలహీన వర్గాల విద్యార్థులను చదువులకు దూరం చేసే విధానం లో భాగంగానే ఇలాంటివన్నీ నిబంధనలు పెడుతున్నారని, ఫీజు రియంబర్స్మెంట్ కు నిబంధనలు పెడితే విద్యార్థులను సమీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని లింగంగౌడ్ హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన -ఎంపీడీవో కే ఉమేష్ కుమార్

**నార్కట్పల్లి సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి ):**

శుక్రవారంమండల పరిధిలోని జువ్విగూడెం గ్రామపంచాయతీ ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో కే ఉమేష్కుమార్ పరిశీలించారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సూచనలతో అర్హులైన ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చడానికి నార్కట్ పల్లి మండలంలో 29 గ్రామాలకు 550 యొక్క పేద కుటుంబాలను సిఫార్సు చేయడం జరిగింది. పై కుటుంబాలలో ఇప్పటివరకు 532 ఇలా మంజూరి ఉత్తర్వులు జారీ చేయగా 439



ఇందిరమ్మ ఇళ్ల కు మార్కౌట్ చేయడం జరిగిందని మరియు 127 ఇండ్ల నిర్మాణం వేగవంతంగా బేస్మెంట్ లెవల్లోకొచ్చినమని రూపులేవల్లో ఇంటి నిర్మాణాన్ని ముగ్గురు లబ్ధిదారులు తీసుకురావడం జరిగిందని 73 మంది బేస్మెంట్ లెవల్లో ఉన్న ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం 73 లక్షల లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని మరియు రూపులెవల్లో రెండు ఇలా నిర్మాణాలకు మరి ఒక లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని ఎంపీడీవో ఉమేష్ కుమార్ తెలిపారు. నల్లగొండజిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ వేగవంతానికి అందించే ఉచిత ఇసుక ను మరియు ఇంటి నిర్మాణ సామాగ్రిని అందుబాటు ధరలో ఉంచినారు ఉచిత ఇసుక కొరకు మండల పరిషత్ కార్యాలయంలోని సంబంధిత గ్రామ సెక్రెటరీ ని, ఏ ఈ హౌసింగ్ గారిని సంప్రదించిన ఎడల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక సరఫరా చేయబడుతుందని ఇందిరమైండ్ల సంబంధించి సమస్యలు ఏమైనా ఉన్నాయో మండల హౌసింగ్ ఏఈ డి ఇందు మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించగలరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలలో ఈనెల 16 నుండి అక్టోబర్ 15 వరకు పోషణ మాసం -సిడిపిఓ రేఖల మమత

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 12, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఈ నెల 16 నుండి అక్టోబర్ 15వరకు పోషణ మాసంనిర్వహించనున్నట్లు ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత శుక్రవారం విలేఖరులకు తెలిపారు. ఈ నెల 16న అంగన్వాడీల వారిగా గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రుల సలహా సమావేశం, 17న ఓబేసిటీ, చక్కెర, నూనె తక్కువ వాడకంపై అవగాహన, 18న బిఎంఐపై సమావేశం, 19న పోషకాహార ప్రతిజ్ఞ, 20న ఎపిపిఎఆర్ -ఐడి, ఎబిహెచ్ఎ-ఐడి అవగాహన, 21న కథలు చెప్పడం, 23న స్వదేశి బొమ్మల తయారీ, 24న ముర్రుపాలు ప్రాధాన్యత,అక్టోబర్ 1న ఆకలి పరీక్షలు, 2న యోగ సెషన్స్, 3న గ్రామసభలు, 4న పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ,6న గృహసందర్శన, 11న అంగన్వాడీలపారిశుద్ధ్యం, 13న ఆటలపోటీలు, 15న కౌన్సిలింగ్, 16న జంక్ ఫుడ్ పై అవగాహన ఉంటుందన్నారు.



# అనాధాశ్రమంలో బియ్యం, అరటి పండ్లు పంపిణీ.



**నడిగూడెం ,సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి:**

మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాధాశ్రమంలో ఉంటున్న వృద్ధుల కొరకు నడిగూడెం మండల కేంద్రానికి చెందిన యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఒక ట్రే అరటి పండ్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు తంగేళ్ల లింగయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వృద్ధులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మండవ అనిల్, దనాచారి, శ్రీరాముల అజయ్, తంగేళ్ల మహేష్ రెడ్డిపల్లి రామకృష్ణ, మేరే రంగయ్య, మేరే ధనయ్య, చేకూరి కార్తీక్, శ్రీరాముల శ్రావణ్, మేకపోతుల శ్రీకాంత్, శ్రీరాముల ఈశ్వర్, పారపల్లి నాగేశ్వరరావు, మండవ విజయ్, మల్లికంటి శ్రీహరి, బీరవెల్లి తరుణ్ రెడ్డి, శ్రీరాముల నవీన్, జంపాల అనిల్, తంగేళ్ల కౌశిక్, బీరవెల్లి అభినవరెడ్డి, పారేపల్లి నవీన పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ఘన సన్మానం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి ):**

శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో ఏర్పాటు చేసిన



అమరవీరుల స్తూపాన్ని,ఆవిష్కరించుటకు వెళ్తున్న పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను స్థానిక హోటల్ వివేరాలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సత్కరించిన నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య గౌడ్ మరియు నార్కట్పల్లి మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో సతీష్, స్వామి పాల్గొన్నారు.

## నేడు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి జిల్లా జడ్జ్ జయరాజు,మాధవిలత

భువనగిరి,సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన,న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ.జయరాజు మరియు కార్యదర్శి వి.మాధవిలత పత్రికా ప్రకటనలో,తెలియ చేస్తు శనివారం 13.9.2025 రోజున,జాతీయ లోక్ ఆదాలత్ జిల్లా వ్యాప్తంగా,అన్ని కోర్టుల ప్రాంగనం లో ఉదయం 10,గం.ల నుండి నిర్వహించ బడుతుందని,ఈ లోక్ అదాలత్ లో రాజీ పడదగు అన్ని క్రిమినల్ సివిల్,చెక్ బౌన్స్,బ్యాంకు లావా దేవీలు టెలిఫోన్ బకాయిలు,ట్రాఫిక్ చాలాన ఇ-పెట్టి కేసులు, మోటారు వాహన ప్రమాద నష్ట పరిహారం, ఎక్సయిజ్ కేసులు పరిష్కరించ బడునని,దీనిని కక్షిదారులు ఉపయోగించుకోవాలని తెలిపారు.



# చౌటుప్పల్ లో కదం తొక్కిన ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు

## ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్‌ను మార్చాలని ఆర్డీవో కార్యాలయం ముట్టడి

## దివిస్ పరిశ్రమ కోసమే మున్సిపాలిటీని ముక్కలు చేశారు

## ..ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

## రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

## ..మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్ సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి ) :**



చౌటుప్పల్ మున్సిపాలిటీలో దివిస్ లాబరేటరీస్ పరిశ్రమ కు అనుకూలంగా ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్పు చేసి



మున్సిపాలిటీని రెండు ముక్కలు చేశారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ ను మార్చాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులకు మద్దతుగా శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై కదం తొక్కారు. భూ నిర్వాసితులతో కలిసి ఆర్డీవో కార్యాలయం ను ముట్టడించారు. ఆర్డీవో కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ట్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు చేపట్టిన ధర్నాలో ఎమ్మెల్సీ నేలికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఆర్డీవో శేఖర్ రెడ్డి కి వినతి పత్రం



అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఉత్తర భాగం అలైన్మెంటును ఓఆర్ఆర్ కు 40 కి.మీ వద్దకు మార్చి రైతులకు న్యాయం చేయాలన్నారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదు కానీ.. పేదల భూములు కొల్లగొడుతూ పెద్దలను కాపాడే కుట్రలకే తాము వ్యతిరేకమన్నారు. ఓఆర్ఆర్ నుండి ట్రిబుల్ ఆర్ నిర్మాణానికి చౌటుప్పల్ వద్ద కేవలం 28 కిలోమీటర్ల దూరంలోనే అలైన్మెంట్ ఖరారు చేయడం వల్ల చౌటుప్పల్, భువనగిరి వంటి అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో విలువైన భూములను రైతులు కోల్పోతున్నారని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే భూమికి భూమి లేదంటే మార్కెట్ ధర ప్రకారం పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించిన తర్వాతే భూములను తీసుకోవాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతులను మోసం చేస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. భూ నిర్వాసితులకు మార్కెట్ విలువ కంటే 3 రెట్లు ఎక్కువ నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు గోల్డెన్ ఫారెస్ట్ భూములు కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు. మునుగోడు ఎమ్మెల్యే.. ఆయన అన్న మంత్రి రైతులను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. దివిస్ పరిశ్రమ వాళ్లు వేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. ట్రిబుల్ ఆర్ నిర్మాణంలో భూసేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి, మార్కెట్ రేట్ ప్రకారం నష్టపరిహారం, ప్లాట్లు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న వారికి ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. పెద్దలను కాపాడడం కోసం ప్రభుత్వ పెద్దలు పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అనంతరం భూ నిర్వాసితులు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. రాస్తారోకో చేశారు. రాస్తారోకో ను పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భూ నిర్వాసితులకు పోలీసులు



నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఆందోళన విరమించకపోవడంతో పోలీసులు ఆందోళన కారులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ఆ తర్వాత వదిలిపెట్టారు. చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమాలలో మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, రమణగోని శంకర్, దూడల బిక్షం గౌడ్, పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, కడారి కల్పన ఐలయ్య యాదవ్, అఖిలపక్షం నాయకులు దోనూరు నర్సిరెడ్డి, కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, చిలుకల శ్రీనివాస్ యాదవ్ తదితరులతోపాటు వివిధ గ్రామాలకు చెందిన ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికంగా శ్రీ పుండరీక భజనలు- కోలాట నృత్యాలు



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలో శ్రీ పుండరీక భక్త సేవా సమాజం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజనేయస్వామి దేవస్థానం నుండి పాండురంగని చిత్రపటం ఊరేగింపు నాలుగొందల భక్తులు భజనలు కోలాట నృత్యాలు నినాదాలతో ఊరేగింపు కోలాహలంగా కొనసాగింది. అనంతరం శ్రీ బాలాజీ పంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవస్థానం చైర్మెన్ నరసింహ మూర్తి దేవస్థానం అధికారి డి.భాస్కర్ తహశీల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పాండురంగ శాస్త్రి, పుండరీక భక్థ సేవా సమాజం అధ్యక్షుడు చిట్టిమల్ల లక్ష్మీ నారాయణ సభ్యులు పాండాల మహేశ్వర్, బిట్ల చంద్రశేఖర్, వలం దాస్ నారాయణ, మిరియాల లక్ష్మి, ఆడెపు ఎల్లమ్మ, జ్యోతి, బొమ్మ భాగ్యలక్ష్మి, మిరియాల గీత, కురివి స్వాతి, పరిమళ రవీందర్, వింజమూరు జానకి రాముడు, గర్దాస్ నరసింహ, ఆడెపు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# 33 వ వార్డులో బొడ్డెమ్మ బతుకమ్మ సంబురాలు

**33 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ మీలా వంశీ**

సూర్యాపేట టౌన్,సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నంగా నిలిచిన బతుకమ్మ పండుగలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 33 వార్డులో బి ఆర్ ఎస్ వార్డు ఇన్చార్జి మీలా వంశీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు హాజరై సంప్రదాయ పద్ధతిలో బొడ్డెమ్మ బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలంతా కోలాటాలతో బతుకమ్మ పాటలతో ఆడి పాడి సందడిగా వేడుకలు జరుపుకున్నారు.



# గౌండ్ల గూడెంలో లోవోల్టేజి సమస్య పరిష్కారం అయ్యేనా !!?

**నిడమానూరు, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):**

గత కొద్దిరోజులుగా సోమవారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గౌండ్ల గూడెం గ్రామంలో విద్యుత్ లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉంటుందని గౌండ్లగూడెంలో సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్ వద్ద వోల్టేజి సమస్య ఏర్పడడంతో గ్రామస్థులు గత కొద్దిరోజులుగా విద్యుత్ అధికారులకు సమాచారం చేరవేసిన కనీసం పట్టించుకున్న నాథుడే కరువైయ్యారని స్థానికులు పేర్కొంటున్నార



ు.గ్రామంలో లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉందని విషయం పై విద్యుత్ అధికారులుకు సమస్య గురించి వివరించినా కనీసం పరిష్కారం దేవుడు ఎరుగు..కానీ లోవోల్టేజి సమస్య కారణాలు ఏమిటి అని కనీసం తెలుకోకుండా ఉండడం కనీసం ఏఈ, లైన్ మెన్లు ఎవరు ఈవైపు కన్నెత్తి చూడలేని పలువురు రైతులు పేర్కొంటున్నారు.అధికారుల తీరుపై పలువురు రైతులు, స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

**-సమస్యలు పట్టించుకోని విద్యుత్ అధికారులు**

విద్యుత్ అధికారులకు లో ఓల్టేజ్ సమస్య గురించి పలుమార్లు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం గమనార్హం.గౌండ్లగూడెంలో స్థానిక సమస్య గురించి విషయం తెలుసుకొని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరకు శ్రీను విద్యుత్ అధికారులకు పలుమార్లు అధికారులకు పోన్ చేసినా పట్టించుకోవడం లేదన్నారు.

# బ్యాంకు ఉద్యోగి ప్రశాంత్ కు ఘనసన్మానం

**పెన్ పహాడ్ మండలం సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):**

స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మండల ప్రజలకు క్యాషియర్ గా సేవలందించి బదిలీపై వెళ్తున్న బ్యాంకు ఉద్యోగి దమ్మ ప్రశాంత్ ను బ్యాంకు మేనేజర్ సురుగురు ప్రమోద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రశాంతను సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రశాంత్ 2021 నుండి గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించి నిజాంబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ సేవలందించిన ప్రజల మన్ననలు పొందాలని అదేవిధంగా ప్రశాంత్ కూడా అక్కడ ప్రజలకు ఉత్తమ సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు అంతకుముందు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పాముల రవి, అసిస్టెంట్ ప్రాజెక్టు అంజయ్య, ఎమ్మెస్ అకౌంటెంట్ స్వరూప, బ్యాంకు మిత్ర ఒగ్గు సుధా, సిబ్బంది బొడ్డుపల్లి సైదులు, బ్యాంకు మిత్ర ఒగ్గు సుధ సోమన్న, వివోఏలు చనగాని మమత, వెన్న సరిత, జయమ్మ, గ్రామ ప్రజలు సునావత్ విజయ్ ,జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.



# రైతుమిత్ర ఎరువుల దుకాణంలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 12, ( ప్రజాజ్యోతి ):**



ఎరువుల దుకాణానికి కేటాయించిన యూరియా కోటాను విక్రయించడంలో జరుగుతున్న జాప్యంపై పలువురు నుంచి ఫిర్యాదులు అందుకున్న టాస్క్ ఫోర్స్ ఎస్ఐలు మహేందర్, శివ, ఇన్చార్జి ఏడీఏ సైదానాయక్ తో కలిసి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. పాత వ్యవసాయ మార్కెట్ యార్డు రోడ్డులోని రైతుమిత్ర ఎరువుల దుకాణానికి 20 మెట్రిక్ టన్నుల యూరియా కోటాను అధికారులు కేటాయించారు. అయితే దుకాణంలో దిగుమతి చేసిన యూరియాను రైతులకు విక్రయించడంలో డీలర్ నిర్లక్ష్యం ప్రదర్శించడంతో 100కు ఫోన్ చేసి పలువురు రైతులు ఫిర్యాదులు చేశారు. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఎరువుల షాపులో ఆకస్మిక తనిఖీలు చేపట్టి స్టాక్, సేల్ రికార్డులను పరిశీలించారు. యూరియా కోటాను విక్రయించకుండా గోదాంలోనే నిల్వ చేయడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. గోదాం తాళాలను స్వాదీనం చేసుకోని డీలర్ అశోక్ రెడ్డిని ప్రశ్నించారు. సర్వర్ బిజీ కారణంగా ఈ పాస్ మిషన్ ఐడీ అప్రూవల్లో ఆలస్యం కావడంతో శుక్రవారం మధ్యాహ్నం వరకు యూరియా విక్రయాల్లో జాప్యం జరిగిందని డీలర్ అధికారులతో చెప్పినట్లు సమాచారం.దీనిపై మరింత లోతుగా విచారించేందుకు డీలర్ ను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. కాగా విచారణ అనంతరం ఉన్నతాధికారులసూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ ఎస్ఐలు తెలిపారు.కాగా మిర్యాలగూడ మండలంలో 990 మెట్రిక్ టన్నుల యూరియా రాగా 470 మెట్రిక్ టన్నుల యూరియా ను ప్రాథమిక సహకార సంఘాలకు కేటాయించారు. 520 మెట్రిక్ టన్నుల యూరియా ను 29 ప్రైవేట్ దుకాణాలకు, 8 నాగార్జున కోఆపరేటివ్ సొసైటీలకు, మూడు ఆగ్రో సొసైటీలకు యూరియాను అధికారులు కేటాయించారు.

# పూర్తి కావొస్తున్న బతుకమ్మ కుంట పనులు

**ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్**

**యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ**

**హైదరాబాద**

బతుకమ్మ కుంట పనులు పూర్తి కావొస్తున్నాయని, త్వరలో సీఎం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట ప్రారంభిస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నార . ఈసారి బతుకమ్మ పండుగ అక్కడే నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నాం అని కమిషనర్ తెలిపారు.సున్నం చెరువులో పనులు ఆపమని కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ రాలేదన్నారు. ఇకపోతే యాకుత్పురాలో ఐదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తూ ప్రమాదవశాత్తూ మ్యాన్ హోల్లో పడిపోయిన ఘటనపై హైడ్రా స్పందించింది. అయితే ఘటనపై వెంటనే గమనించిన బాలిక నాయనమ్మ, స్థానికులు సురక్షితంగా కాపాడారు. హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. యాకుత్పురా ఘటనపై రాజకీయపరంగా చేసే విమర్శలపై స్పందించను. భవిష్యత్లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం అన్నారు. హైడ్రా వల్లే తప్పు జరిగిందని గుర్తించామని, ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ఉన్న మ్యాన్హోల్స్పై ఆడిట్ చేస్తున్నాం. మూతలు సరిగాలేనివి గుర్తించి.. సంబంధిత ఏజెన్సీకి సెక్రటరీ ద్వారా రిఫర్ చేస్తాం. జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, హైడ్రా మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేదు. బ్లేమ్ గేమ్ కాకుండా సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్ఛార్జి ఈ ఘటనకు బాధ్యుడు.. అతనిపై చర్యలు తీసుకుంటాం. ఆ చుట్టుపక్కల నాలుగైదు మ్యాన్ హోల్స్ ఉన్నాయి.. అందులో ఒకటి వాటర్ బోర్డు వాళ్లు క్లీన్ చేశారు. ఘటన జరిగిన మ్యాన్ హోల్ మాత్రం హైడ్రా సిబ్బంది క్లీన్ చేశారు. మంచి చేస్తేనే మా ఖాతాలో వేసుకోవడం కాదు.. తప్పు జరిగినప్పుడు కూడా అంగీకరిస్తున్నాం. ఇతర శాఖలతో చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్ద ఇబ్బందులు లేవు. జీహెచ్ఎంసీ పెద్ద ఆర్గనైజేషన్.. మేము ఎవరిపై పెత్తనం చెలాయి ంచట్లేదు. మా అందరికీ బాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నారు. మా శాంక్షన్ అయిన బడ్జెట్లో 3 నెలలది మాత్రమే రిలీజ్ అయింది. హైడ్రా పోలీస్ స్టేషన్లో త్వరలో కేసులు నమోదు చేస్తాం.

# సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు

**రీల్స్ తదితర కార్యకలాపాల నిషేధం**

**న్యూఢిల్లీ,**

సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్లో మాత్రమే నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, -ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు- ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ.. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం అని సర్క్యులర్లో పేర్కొంది. హై సెక్యూరిటీ- జోన్లో సిబ్బంది, న్యాయవాదులు లేదా ఇతరులు ఫొటోలు లేదా వీడియోలు తీయకుండా నిరోధించే హక్కు భద్రతా సిబ్బందికి ఉంటుందని జారీ చేసిన సర్క్యులర్లో పేర్కొంది.